# ముసురు పట్టిన సాయంత్రం

కాకాని కమల

ఆకాశం బాగా మబ్బు పట్టింది.

కుండ ఎత్తి పోస్తున్నట్లు అరగంట నుంచి ఆగకుండా వర్షం ధారలు పట్టి కురుస్తోంది.

సమయం...సాయంత్రం ఆరుగంటలు కావస్తోంది

కాని దట్టంగా మబ్బులు పట్టటంచేత జగత్తంతా పల్చగా చీకటి ఆవరించింది.

నల్లని ఆకాశంలో ఆగి ఆగి "ఛమక్"మని మెరుపులు మెరిసి మాయం అవుతున్నాయి.

దీనికితోడు హోరున గాలి...

వీధుల్లో పూర్తిగా జనసంచారం తగ్గిపోయింది మోటారు వాహనాలు కూడా సాగటం లేదు ఎక్కడివక్కడే నిలిచిపొయ్యాయి.

రోడ్డుమీద వర్షం నీరు వరదలా కాల్వలు కట్టి ప్రవహిస్తోంది.

తన గదిలో మంచంమీద మెత్తని పరుపులో వెచ్చగా "రొజాయి"కింద పడుకుని కథల పత్రిక చదువుకుంటున్నాడు నరేష్.

వున్నట్లుండి వీధి అరుగుమీద సన్నగా గాజుల సవ్వడి మనిషి అలికిడి వినిపించి పత్రిక పక్కకి పడేసి గభాల్నలేచి వీధి తలుపు తెరిచాడు.

అతని కళ్ళు సంభ్రమంతో విశాలంగా అయ్యాయి.

ఎవరో అపరిచిత స్త్రీ...కొద్దిగా జంకుతూ గోడవారగా నిలుచుని వుంది.

ఎంత ఎక్కువ చూసినా వయసు పాతిక లోపే.

రెండు జడలతో సన్నగా నాజుగ్గా వుంది.

ఆమె కట్టుకున్న తెల్లటి షిఫాన్ జార్జెట్ చీర పూర్తిగా తడిసిపోయి ఒంటికి అతుక్కుని వుంది.

ఆమె ఒంకీలు తిరిగిన జుత్తు పాయల్లోంచి వర్షం నీరు చుక్కలు చుక్కలుగ...నుదుటి మీంచి జారుతోంది.

పూర్తిగా నీళ్ళల్లో మునిగి లేచినట్లు మనిషి అపాదమస్తకం తడిసిపోయింది.

మాటి మాటికి చెయ్యెత్తి జుత్తు సవరించుకోవటంతో చేతి గాజులు సన్నగా సవ్వడి చేస్తున్నాయి.

పక్కన వున్న కిటికీలో హ్యాండ్‌బ్యాగు చిన్న స్టీలు టిఫిను బాక్సు పెట్టింది.

తలుపు తెరుచుకున్న అలికిడికి బెదిరినట్టయి చప్పున అడుగు వెనక్కివేసి తలతిప్పి చూసింది.

ట్రాన్సపరెంట్‌గా వున్న తెల్లటి చీరెలో తడిసి స్పష్టంగా కనిపిస్తున్న ఆమె సోయగానికి నరేష్ కళ్ళు విశాలంగా అయ్యాయి.

మత్తుమందు జల్లినట్లు క్షణంసేపు ఆమె అందానికి తననితాను మైమరచి అలా చూస్తూ ముగ్ధుడు అయ్యాడు.

"...బహా బహెన్ పూర్బయినా
నిదా నాహిన్ బిన్ సయినా..."

(వాన కురుస్తోంది. నెమళ్ళు నాట్యం చేస్తున్నాయి. ప్రేమికుడు తన ప్రియురాలిని హృదయానికి హత్తుకుంటున్నాడు).

ఎక్కడో...చదివిన వాక్యాలు అతనికి హఠాత్తుగా జ్ఞాపకం వచ్చాయి. మనసు మెత్తగా అయ్యింది.

రెప్పలు వెయ్యకుండా ఆమెకేసి అలాగ విస్ఫారితంగా చూస్తున్న నరేష్‌ని, ఆమె కాస్త ఇబ్బందిగా కదలటంతో చప్పున సభ్యత జ్ఞాపకం వచ్చింది.

క్షణంలో తననితాను సముదాయించుకుని చిరునవ్వు పెదాలతో—

"దయచేసి లోపలికి రండి"అన్నాడు నమ్రతగా.

"ఫ...ఫరవాలేదండి" ఆమె తత్తరపాటుతో కొంగు భుజాలనిండా కప్పుకొంటూ కొంచెం సిగ్గుపడింది..

"వర్షం బాగా కురుస్తోంది. గాలి విసురు కూడా ఎక్కువగా వుంది. మీరు ఇంకా పూర్తిగా తడసిపోతారు. ఆపైన మీ ఇష్టం అయినా ఇలా లోపలికి వచ్చి కూర్చుంటే తప్పేమిటి?" అన్నాడు సంస్కారం వుట్టిపడే గొంతుతో.

ఆమె ఒకసారి అతనికేసి అలా వాలుగా కళ్ళెత్తి చూసి కిటికిలో పెట్టిన హ్యాండుబాగు, టిఫిన్ బాక్సు అందుకుని తలదించుకుని బెదురుతూ లోపలికి వచ్చింది.

ఒకే ఒక్క గది...

విశాలంగా వుంది.

ఒక పక్క మంచం,మరొక ప్రక్క టేబిల్, రెండు కుర్చీలు, అల్మారా అరలనిండా చిందరవందరగా పుస్తకాలు, హేంగర్సు నిండా విడిచిన దుస్తులు. గూట్లో పెద్దసైజు మంచినీళ్ళ కూజా...

బ్యాచ్‌లర్ గది అని చెప్పకనే తెలుస్తూంది. ఆమె చుట్టూ పరికించి కాస్త ఇబ్బందిగా కదిలింది.

నరేష్ పెదవుల మీద చిన్న చిర్నవ్వు తొణికింది. ఆ అమ్మాయి మనసు చదివినట్లు అన్నాడు.

"చూడండి నేను బ్యాచ్‌లర్‌ని. కాని మీరు మరీ భయపడాల్సినంత దుర్మార్గం మాత్రం నాలో లేదు. దయచేసి కూర్చోండి వాన ఏ

**తుఫానులో పూలతీగెలా ఆమె ఆపాదమస్తకం ఒణికిపోతోంది. ప్రాణభయంతో ఆమె చేతివేళ్ళు నరేష్ భుజాలని పట్టుకున్నాయి. ఆమె గుండెలు వేగంగా కొట్టుకుంటూ అతని గుండె చప్పుడుతో కలిశాయి....**



కురుస్తూనే వుంది ఇప్పట్లో ఎక్కడా తగ్గే సూచనలు లేవు.

ఆమె నెమ్మదిగా వేడి "టీ"సిప్ చేస్తూ చెప్పింది—

"ఆఫీసు నుంచి సగం దూరం వచ్చేసరికి కుంభవృష్టి పాతంలా పట్టుకుందండి వాన మధ్యలో ఆటోగాని రిక్షాగాని దొరకలేదు తీరా మీ ఇంటి దగ్గరికి వచ్చేసరికి పూర్తిగా తడిసిపొయ్యాను. ఇంత వర్షంలో బస్సు అసలే రాదు వచ్చినా ఆగదు కదా?"చాలా విసుగ్గా చెప్పింది ఆమె.

"అలాగా? మీరెందులో పనిచేస్తున్నా రండి?"

"ఎల్ ఐ సి లో చేస్తున్నానండి"

"గుడ్! నాపేరు నరేష్ అండి ప్రస్తుతం సి.ఎ. చేస్తున్నాను"

"నాపేరు సుందరండి"చిన్నగా సమ్మోహనంగా నవ్వింది.

వెన్నెల జల్లులా ఆ నవ్వు అతడ్ని గిలిగింతలు పెట్టింది.

ఇంతలో వున్నట్లుండి ఆకాశంలో "ఛమక్"మని మెరుపు మెరిసింది.

ఆ మెరుపుతోపాటే గప్పున కరెంటు పోయింది.

గదిలో లైటు ఆరిపోయి గదంతా చీకటి నిండింది.

బయట వర్షం జోరు మరింత హెచ్చి రివ్వున గాలి ఎడా పెడా కొట్టసాగింది.

"చూడబోతే తుఫానులా వుందండి?" అంటూ నరేష్ లేచి దడదడా కొట్టుకుంటున్న కిటికీ రెక్కలు దగ్గరగా వేసి బోల్టు పెట్టాడు.

గాలి విసురు కొంచెం తగ్గింది.

కాని చల్లగా వుంది వాతావరణం.

నరేష్ ఆ చీకట్లోనే అల్మారాలోంచి క్యాండిల్ వెతికి తీసి టేబిల్ మీద పెట్టాడు.

అగ్గిపుల్ల తీసి వెలిగించాడు కాని అది ఒక పట్టాన వెలగటం లేదు బాగా నెమ్మకు పోయింది. కొంచెం మంట వెలిగినా గాలి విసురుకి ఆరిపోతోంది.

ఏడెనిమిది పుల్లలు అలాగే వృధా అయి పొయ్యాయి. వీధి గుమ్మంలో వస్తున్న విసురు గాలి మంటని ఆర్పేస్తూంది.

అతని అవస్థ చూసి సుందరి తియ్యగా నవ్వింది. "వుండండి"అంటూ లేచి వీధి తలుపులు దగ్గరగా నొక్కింది.

కాని మరుక్షణం గాలి ఆ తలుపుల్ని "ధన్"మని విసురుగా తోసేసింది.

ఈసారి ఆమె మరింత బలంగా తలుపులు మూసి జాగ్రత్తగా గడియలు పెట్టింది.

నరేష్ వదనం విప్పారింది.

"థాంక్సండి... తలుపులువేస్తే మీరేమను కుంటారోనని సందేహించాను"అన్నాడు ప్రసన్నంగా.

"ఇందులో అనుకుందికేముందండి?"అని చిన్నగా నవ్వింది.

జలజలా పూలు రాలినట్లున్న ఆ నవ్వుఅతడ్ని సమ్మోహితుణ్ణి చేసింది.

నరేష్ క్యాండిల్ వెలిగించి టేబిర్ మీద పెట్టాడు క్షణక్షణానికి మరింత వుధృతం అవుతూ బయట వాన సందడి హెచ్చుతోంది కాని తగ్గటం లేదు.

ఆకాశం మరింత నల్లగా మేఘావృతం అయ్యింది క్రమంగా చీకట్లు దట్టం అవుతున్నాయి.

టేబిల్ మీద వెలిగించి పెట్టిన క్యాండిల్ పల్చగా వెలుగులు విరజిమ్ముతోంది.

ఆ దీపపు వేడికి సన్నగా మైనంకరుగుతూంది.

ఆమె దీర్ఘంగా నిట్టూర్చింది.

"ప్చ్! ఈవర్షం తగ్గేలా లేదండి? నేవింటికి ఎలా వెళ్ళాలో ఏమిటో..."గుబులుగాచూసింది.

"ఇంకా సమయం ఏడు కూడా కాలేదు కదా? ఏదో వుపాయం చూద్దాంలెండి నేనూ భోజనానికి బయటికి వెళ్ళాలి కదా?"అన్నాడు ధైర్యం చెబుతున్నట్లు.

క్యాండిల్ అదివరకే సగం కాలింది కాని అంతో అసలే చిన్నగా వుంది.

ఇప్పుడు అదీ అయిపోవస్తూంది.

"ఈ కొవ్వొత్తి అయిపొయ్యేలోగా కరెంటు వచ్చేస్తే బాగుణ్ణు"అన్నాడు తనకి తను చెప్పుకున్నట్లు.

ఆమె ప్రశ్నార్థకంగా అతడి మొహంలోకి చూసింది.

"ఎందుకండి?"అంది.



తప్పు

దాసును పరీక్ష చేస్తున్నాడు డాక్టర్.

ఛ..ఛ..మిమ్మల్ని ఈ స్థితికి తెచ్చింది ఆ పాడు సారాయే" అన్నాడు డాక్టర్.

"థాంక్స్ డాక్టర్. నా తప్పే మీ లేదని ఇన్నాళ్ళకు మీరొక్కరయినా అర్థం చేసుకోన్నరు." అంటూ డాక్టర్ చేతులు పట్టుకున్నాడు దాసు.

—డి.సీతాదేవి (తెనాలి).

డబ్బు





### ఇంజక్షను

"ఆపరేషన్ చేసేప్పుడు మీకు ఎటువంటి బాధ కలగ కుండా ఇంజక్షన్ యిస్తాను ఎటొచ్చీ బిల్లు యిచ్చేప్పుడే మీకు బాధ కలగొచ్చు" అన్నాడు హాస్యప్రియుడయిన డాక్టర్.

"అలా అయితే ఆ ఇంజక్ష నేదో బిల్లు యిచ్చేప్పుడు యివ్వండి డాక్టర్" అన్నాడు అమాయకరావు.

—డి.సీతాదేవి (తెనాలి)

"ఇంకొక మైనం వత్తి లేదండి. నా దగ్గర"

"ఓ...అలాగా?" ఆమె తల దించుకుంది. కొంచెం సేపు గాలి తగ్గటంతో పల్చటి ఆమె జార్జెట్ చీర స్వల్పంగా తడి ఆర్చుకుంది. జుత్తు కూడా కొద్దిగా రేగినట్లు గాలికి ఎగురుతూంది. ఆమె రెండు జడల్లో ఒకటి ముందుకి వాలింది.

ఆమె కాస్త రిలాక్సిగా కుర్చీలోంచి లేచి నిల్చుని చీరకేస్సి చూసుకుంది.

కింద ఫాల్స్ నిండా బాగా బురద నీరు ఎర్రగా చిమ్మింది.

కుచ్చెళ్ళు అన్నీ ఎగుడు దిగుడుగా జారి అస్తవ్యస్తంగా పాదాల మీదకి జారాడుతున్నాయి. కాళ్ళకి బందాలు పడుతున్నాయి.

ఆడవాళ్ళు అర్ధరాత్రి ఆధాటుగా నిద్ర లోంచి లేస్తే దుస్తులు తల చెదరి అస్తవ్యస్తంగా ఎలా వుంటాయో—ఇప్పుడు ఆమె రూపం అలా కొద్దిగా "వల్గర్"గా వుంది.

ఆ అవతారంతో అలా పరాయి మగాడి ముందు నిల్చుందుకు ఆమెకి ఎంతో లజ్జ అనిపించింది. అవమానభారంతో తల మరింత భూమిలోకి వంచుకుంది.

"ఆమె ఇబ్బందిని" అతను గ్రహించు కున్నాడు.

"మీకు అభ్యంతరం లేకపోతే...అదిగో ఆ తలుపు తెరిస్తే బాత్‌రూమ్ వుంటుంది. వెళ్ళి డ్రెస్ సరిచేసుకోవచ్చు" అన్నాడు చేత్తో ఎదురుగా వున్న బాత్‌రూమ్ వైపు చూపుతూ.

ఆమె కొంచెం తలఎత్తి రెప్ప వెయ్యకుండా రెండు క్షణాలసేపు సందేహంగా అతని మొహంలోకిచూసింది.

అతను చిన్నగా నవ్వాడు.

"మీ ఇష్టం అవసరం అనుకుంటేనే వెళ్ళండి. నా అభ్యంతరం ఏమీలేదు. ఈ కొవ్వొత్తి కాస్తా ఆరిపోతే ఆ మాత్రం వెలుగు కూడా వుండదు కదా అని చెప్తున్నాను" అన్నాడు అమాయకంగా చూస్తూ.

ఆమె కృతజ్ఞత పూర్వకంగా చూసి చిన్నగా నవ్వింది.

"థాంక్సు..." అంటూ కాళ్ళకున్న హైహీల్సు విడిచి ముని వేళ్ళతో జారిన చీర కుచ్చెళ్ళు సుతారంగా ఎత్తి పట్టుకుని బాత్‌రూమ్‌వైపు నడిచింది.

తలుపుకి వున్న హ్యాండిల్ తిప్పి లోపలికి వెళ్ళి తలుపు మూసింది.

అంతే!

మరుక్షణం "కెవ్వు"మన్న కేకతో ఆ గది గోడలు మారు మ్రోగాయి.

ఆ కేకకి నరేష్ గుండెలు అదిరినట్లయి గభాల్న కుర్చీలోంచి లేచాడు.

ఆ లేవటంలో పొరపాట్న అతని చెయ్యి తగిలి టేబిల్ అంచుకి వున్న క్యాండిల్ కిందపడి ఆరిపోయింది.

అప్పటికే "ధబ్బు"మన్న శబ్దం, బకెట్ బోల్తాపడి నీళ్ళు లొడలొడా ఒలికిపోతున్న చప్పుడు అతడ్ని భయ భ్రాంతుడ్ని చేశాయి.

ఆ చీకట్లోనే ఒక్క అంగన దూకి బాత్ రూమ్ దగ్గరికి వెళ్ళాడు.

"ఏమయ్యిందండి?" అన్నాడు ఖంగారుగా తలుపు తోస్తూ.

గదిలో గచ్చుమీద ఆమె చతికిలపడినట్లు ముద్దలా కూర్చుని వుంది పైగా సన్నగా మూల్గుతోంది.

తెల్లటి ఆమె చీర గుడ్డి వెలుగులో కన్పించ టంతో ఒంగి తడుముతూ చెయ్యి అందించాడు.

"............"

"ఏమయ్యిందండీ? ఎలా పడ్డారసలు?" గుండెలు అదురుతుంటే భయంగా అడిగాడు.

అంతే! ఆమె గయ్యిమంది.


"ఏమవటం ఏంటండి? నా ఖర్మం! గడపలో నానిన సబ్బు పెట్టారు నాకాలు సరిగ్గా దానిమీద పడిందండి గచ్చు మీద జారిపడ్డాను. అబ్బ...చచ్చా నండి?..." బాణం దెబ్బతిన్న జంతువులా బాధగా మూల్గింది.

"....." అతను క్షణం సేపు నివ్వెర పొయ్యాడు.

"సా...సారి అండి బహుశా పనిపిల్ల ఆ సబ్బు అక్కడ పడేసి వుంటుంది పైగా ఒకటే వాన కదా...వెంటిలేషన్‌లోనుంచి నీళ్ళు పడి బహుశా... ఎనీ హౌ...సారి అండి..."

"ఏం సారి అండి? ఆ వెధవ ఇనప బకెట్ తగిలి నా నడుం గీసుకుపోయిందండి? అబ్బా... ఊయ్..." ఆమె చాలా బాధగా మూల్గుతూ అర

### మా వుద్దేశం!



చేతితో నడుం పట్టుకుని కష్టంతో లేవ బోయింది.

ఓ ప్రక్క అతనికి చచ్చేటంత నవ్వువస్తోంది అతి ప్రయత్నంతో ఆపుకున్నాడు.

"రియల్లీ ఐ యామ్ సారి అండి ఇలా జరుగుతుందనుకోలేదు..."అంటూ చెయ్యి ఆసరాపట్టి ఆమెని సుతారంగా లేవ నెత్తాడు.

సరిగ్గా...అదే క్షణంలో ఆకాశం విరిగి పడిందా అన్నట్లు కళ్ళు మిరిమిట్లు గొలిపే కాంతిలో తళుక్కున మెరపు మెరిసింది. ఆ మెరుపు వెంటే భూమి దద్దరిల్లేలా "ధన్... మంటూ చాలా దగ్గర్లో ఎక్కడో పిడుగు పడింది!

అంతే.

ఆమె భయభ్రాంతి అయి కెవ్వుమన్న చిన్న కేకతో అతడ్ని సుడిగాలిలా చుట్టుకుంది.

తుఫానులో పూలతీగలా ఆమె అపాదమస్తకం ఒణికి పోతోంది.

ప్రాణభయంతో ఆమె చేతివ్రేళ్ల నరేష్ భుజాలని గుచ్చి పట్టుకున్నాయి.

ఆమె గుండెలు రెట్టింపు వేగంతో కొట్టు కుంటూ అతని గుండె చప్పుడుతో లయగా కలిశాయి.

ఆమె వెచ్చని వూపిరి అతడి చెంపల్ని తాకి గిలిగింతలు పెడుతూంది.

తడిసిన చీరలోని ఆమె ఒంటి మెత్తదనం అతడ్ని ఉన్మత్తుడ్ని చేసింది.

పులకాంకితుడైన నరేష్ చప్పున వంగి ఆవేశంతో ఆమె పెదాలమీద ముద్దు పెట్టు కున్నాడు.

అంతే!

మరుక్షణం అతడి చెంపమీద "చెళ్ళున" శబ్దం అయ్యింది.

ఆమె గభాల్న తేరుకుని ఒంటి మీదకి స్పృహ వచ్చినట్లయి అతడ్ని ఒక్క విసురుతో బలంగా నెట్టింది.

ఆ విస్సురుకి త్రుళ్ళిన బంతిలా వెళ్ళి గోడకి కొట్టుకున్నాడు నరేష్.

అతని చెయ్యితాకి కిటికీలో వున్న పెద్దమట్టి కూజా "ధబ్బు"మంటూ నేలమీదపడి వెయ్యి ముక్కలయ్యింది.

* * *

చల్లటి నీళ్ళ కుండ పెంకులు లొడలొడా మొఖంమీద పడుతుంటే విస్సురుగా తల విదిలిస్తూ కళ్ళు తెరిచాడు నరేష్.

అప్పటికే కూజాలో నీళ్ళన్నీ అతని తలమీద అభిషేకం అయి కుండ నేలమీదవడి ముక్కలు అయ్యింది. ఒళ్ళంతా తడిసి ఆ నీళ్ళల్లో పగిలిన కుండ పెంకుల మధ్య ముద్దలాపడి వున్నాడు నరేష్.

ఎదురుగా సగం చదివి పక్కకి పెట్టిన కథల పత్రిక కనిపించింది.

అంతే!

అతని నిద్రమత్తు విడిపోయి మెరుపులా వాస్తవం గుర్తుకు వచ్చింది.

* * *

ఈ రోజు ఆదివారం.

ఆకాశం బాగా మబ్బుపట్టి ఇప్పుడో ఇంకో ఘడియకో పెద్ద వాన కురిసేటట్లు వుంది వాతావరణం.

**లావు**

"లావు తగ్గాలంటే ఏం చెయ్యాలి డాక్టరు గారు" అడిగింది కాంతం.

"సన్నబడాలి" తక్కువ చెప్పాడు డాక్టరు.

—డి.సీతాదేవి (తెనాలి)

అందాక ఎక్కడికి వెళ్ళబుద్ధికాక బద్ధకంగా రోజాయి కప్పుకుని మంచంలో పడుకుని కథల పత్రిక చదువుతూ వుండిపొయ్యాడు నరేష్.

కథ పేరు "వర్షంలో ఒక రాత్రి"

అది ఒక మత్తయిన రొమాంటిక్ లవ్ స్టోరి అందులో కథానాయకుడు ఒక వర్షం రాత్రి యాదృచ్ఛికంగా ఒక అందమైన అపరిచిత స్త్రీతో గడుపుతాడు చివరికి ఆమెనే ప్రేమించి పెళ్ళి చేసుకుంటాడు.

రచయిత "ఆమె"ని చాలా అందంగా రొమాంటిక్‌గా వర్ణించాడు కథ గొప్ప గ్లామరుగా వుంది.

దానికి తోడు ఆరోజు ఉదయమే నరేష్ "సత్రతిలో ఒరురాత్రి"అనే గొప్ప మళయాళ చిత్రం చూశాడు. ఇంటికివచ్చి ఆ సాయంత్రం ఈ కథ చదివాడు.

దాంతో థ్రిల్లయి గొప్ప "టెంక్షన్"తో పగటి నిద్దలోకి జారాడు.

కథలోని నాయికే కల్లోకివచ్చి కవ్వించింది. కాని తీరా కథలోలా చెయ్యబోతే చెంపమీద కొట్టింది.

అంతే!

ఇంకేముంది? ఆ దెబ్బకి వులిక్కిపడి వాస్తవం లోకి వచ్చాడు.

నిద్రమత్తు ఒదిలి కళ్ళు తెరిచేసరికి మంచం మీంచి జారి నేలమీద పగిలిన నీళ్ళ కూజా మధ్య పడి వున్నాడు!

కాని దీనికంతటికి మూల కారణం అయిన కథల పత్రిక మాత్రం నిమిత్త మాత్రురాలిలా పరుపు మధ్య పడి వుంది.

అంతేకాదు కథకి అనుగుణంగా చిత్ర కారుడు గీసిన అందమైన "ఆమె"అతన్ని చూసి హేళనగా నవ్వినట్లు అవమానం అనిపించింది.

తామసంతో పత్రిక అందుకుని కసిగా నేలకేసి కొట్టాడు.

*

**భర్తమాట**

పవన్

